ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శనివారం | 21 ఫిబ్రవరి , 2026 | పేజీలు : 05

## చైర్‌పర్సన్ చిలుకూరి సుధాబాలకృష్ణకు సన్మానం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా చిలుకూరి సుధా బాలకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల కాంగ్రెస్ కౌన్సిలర్లు వారికి శుభాకాంక్షలు తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం 36వ వార్డు కౌన్సిలర్ ఆరిఫా అబ్దుల్లా ఇంటికి వెళ్లి పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్షల ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఆరిఫా అబ్దుల్లా ఆధ్వర్యంలో ఛైర్మన్ సుధాబాలకృష్ణకు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి స్వీట్లు తినిపించారు. కార్యక్రమంలో షేక్ షాదుల్లా, రజాక్, హుస్సేన్, మస్తాన్, ఇమామ్ భాషు తదితరులు పాల్గొన్నారు.

# పేద రోగులకు మెరుగైన వైద్యం

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులకు ఆదేశం

### డాక్టర్లు, వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా లేదా...

### యాదగిరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు శుక్రవారం యాదగిరిగుట్టలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పిహెచ్‌సి) ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలోని వైద్య సేవలు, సిబ్బంది పనితీరు , మౌలిక సదుపాయాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీలో భాగంగా కలెక్టర్ ముందుగా సిబ్బంది హాజరు పట్టికను (రిజిష్టర్) తనిఖీ చేశారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అవుట్ పేషెంట్ (ఓపి) రికార్డులను పరిశీలించి, ఈరోజు ఎంతమంది రోగులు వచ్చారు, వారు ప్రధానంగా ఏయే అనారోగ్య సమస్యలతో వస్తున్నారు. అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. మందుల లభ్యతపై సూచనలు రోగులకు అవసరమైన అన్ని రకాల మందులు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయా అని ఫార్మసీని తనిఖీ చేశారు. స్టాక్ విషయంలో ఎటువంటి కొరత ఉండకూడదని, పేద రోగులకు మెరుగైన వైద్యం అందాలని సిబ్బందిని ఆదేశించారు. గత నెలలో జరిగిన డెలివరీల వివరాలను సేకరించిన కలెక్టర్, అందులో నార్మల్ డెలివరీల సంఖ్యపై ప్రత్యేక ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇటీవల ఆసుపత్రిలో సాధారణ ప్రసవం జరిగిన ఒక మహిళకు స్వయంగా ఫోన్ చేసి మాట్లాడటం విశేషం. బిడ్డ ఆరోగ్యం ఎలా ఉంది? పుట్టినప్పుడు బరువు ఎంత అని ఆత్మీయంగా అడిగారు. ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది ప్రవర్తన ఎలా ఉంది సకాలంలో స్పందించారా అని అడిగి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. బాధితురాలు కూడా వైద్య సేవలు చాలా బాగున్నాయని, ఎటువంటి ఇబ్బందులు కలగలేదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా సిబ్బంది మరింత కష్టపడి పనిచేయాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

## ఉద్యోగుల భవన స్థలంలో అక్రమ నిర్మాణాలపై ఉద్రిక్తత

### పనులు నిలిపివేసి గోడలు కూల్చాలని డిమాండ్



**ప్రజాపక్షం/నాంపల్లి:** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయులకు చెందిన 360 గజాల స్థలంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ శుక్రవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.ఉద్యోగ ఉపాధ్యాయుల జిల్లా బాధ్యులు గేర నరసింహ,మండల బాధ్యులు జింకల సత్యనారాయణ,సిలివేరు నారాయణ తదితరులు ఇతర ఉపాధ్యాయులతో కలిసి నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మహేష్, వెలిజాల జంగయ్య అనే వ్యక్తులు అక్కడికి వచ్చి ccమా భూమి మీరెవరు?అంటూ అసభ్య పదజాలంతో దూషిస్తూ దాడికి ప్రయత్నించారని వారు ఆరోపించారు.ఉద్యోగ ఉపాధ్యాయుల ప్రకారం, ఈ భూమిని కొన్ని సంవత్సరాల క్రితం విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుండి విరాళాలు సేకరించి కొనుగోలు చేశామని తెలిపారు. భూమి తమదేనని చెబుతున్న వ్యక్తులు రాత్రిపూట, సెలవు దినాల్లో నిర్మాణాలు చేపట్టడం అనుమానాస్పదమని పేర్కొన్నారు. నిజంగా భూమి వారిదే అయితే పగటిపూట,చట్టబద్ధ అనుమతులతో పనులు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈవిషయంపై గత వారం గ్రామపంచాయతీ సర్పంచ్,గ్రామ కార్యదర్శి,పాలకమండలి సభ్యుల సమక్షంలో పంచాయతీ జరగగా, ఇకపై ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని సూచించినట్టు తెలిపారు. అయినప్పటికీ ఆదేశాలనుపట్టించుకోకుండా రాత్రివేళల్లో పనులు కొనసాగిస్తున్నారని ఆరోపించారు.ఇప్పటికే కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేసినట్లు, వారు కూడా పనులు నిలిపివేయాలని ఆదేశించినప్పటికీ సంబంధిత వ్యక్తులు ప్రభుత్వ ఆదేశాలను లెక్కచేయకుండా వ్యవహరిస్తున్నారని తెలిపారు.అక్రమంగా నిర్మించిన గోడలను కూల్చివేసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఉద్యోగ ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగ ఉపాధ్యాయులు ఉన్నారు.



## రోడ్లపై సంచరించే జంతువుల నియంత్రణకు చర్యలు

**ప్రజాపక్షం/యాదాద్రి :** రోడ్ల పై సంచరించి బ్రతికే జంతువుల నియంత్రణకు సమగ్ర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలో రోడ్లపై సంచరించే ఆవులు, కుక్కలు మరియు ఇతర జంతువులను గుర్తించి వాటిని ఒక షెల్టర్‌కు తరలించాలని సమీక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు సలహాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలు మరియు మున్సిపాలిటీల పరిధిలో వీధుల్లో తిరిగే జంతువులను ప్రత్యేకంగా గుర్తించి, వాటికి ఒక షెల్టర్ ఏర్పాటు చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జంతువుల కోసం ప్రత్యేక షటర్లు ఏర్పాటు చేసి వాటికి స్టెరిలైజేషన్ చేయాలన్నారు. రోడ్లపై జంతువులు సంచరించడం వల్ల రోడ్డు ప్రమాదాలు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ శాఖ అధికారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్‌ళ్లకు పదోన్నత ఉత్తర్వులు జారీ

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఏ శ్రీనివాసరెడ్డి,ఎక్సైజ్ సూపర్డెంట్ సంతోష్‌లు అన్నారు.ఎక్సైజ్ శాఖ నల్లగొండ ఐదవ జోన్ అయిన నల్లగొండ,జనగాం,సూర్యాపేట,యాదాద్రి జిల్లాలలో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న 14 మందికి ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఏ శ్రీనివాసరెడ్డి,సూపర్డెంట్ సంతోష్‌లు ఎక్సైజ్ శాఖ నల్లగొండ ఐదవ జోన్ అయిన నల్లగొండ, జనగాం, సూర్యాపేట,యాదాద్రి జిల్లాలలో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న 14 మందికి ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఏ శ్రీనివాసరెడ్డి, సూపర్డెంట్ సంతోష్‌లు శుక్రవారం పదోన్నతి ఉత్తర్వులను అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పదోన్నతి రావడంతో బాధ్యత పెరిగి ఇంకా ఉన్నత సేవలు అందించాలని అన్నారు. పదోన్నతులు పొందిన హెడ్ కానిస్టేబులు డిప్యూటీ కమిషనర్,ఎక్సైజ్ సూపర్డెంట్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యూనియన్ జిల్లా నాయకులను అధికారులు సన్మానించారు.ఈకార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు పోకల స్వామి, జనరల్ సెక్రెటరీ శాంతయ్య,ఆర్గనైజింగ్ సెక్రటరీ అయూబ్ అలీ, సీనయ్య,శ్యాం కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## గ్రామ చెరువులో సముద్రాలలో కనిపించే నీటి కుక్క

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మండలంలోని ధర్మాపురం గ్రామంలోని మదిరామక్క చెరువులో ఉదయం గ్రామస్తులకు నీటికుక్క కనిపించింది. గ్రామస్తులకు వింతగా కనిపించిన ఆ జంతువును యువకులు ఫోటోలు తీసి సోషల్ మీడియాలో ఉంచారు. పెద్ద పెద్ద సముద్రాలలో కనిపించే నీటి కుక్క. తమ గ్రామ చెరువులో కనిపించడంతో ఈ నీటి కుక్క చూడడానికి గ్రామస్తులు చెరువు దగ్గరికి పరుగులు తీశారు. దీంతో ఆ నీటి కుక్క నెమ్మదిగా నీటిలోకి జారుకుంది. తమ చెరువులోకి నీటి కుక్క ఎలా వచ్చిందని ఒకవైపు ఆశ్చర్యం వ్యక్తం చేస్తుండగా, నీటి కుక్క నీ తనివి తీరా చూశామని మరో వైపు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ప్రపంచ శాంతి దూత, ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కెఏ పాల్ నాయకత్వంలో ఈనెల 22న చెన్నైలో జరగబోయే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సామాజిక ఉద్యమనేత బత్తుల వెంకన్న కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ దేశాల మధ్య సోదరభావం పెరిగి ప్రపంచ శాంతి వర్ధిల్లాలని కోరుకునేందుకు ఈ భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సుమారు 200 దేశాల ప్రతినిధుల సహకారంతో నిర్వహించే ఈ సభకు దేశ నలుమూలల నుండి జనం తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో నారాయణ, లింగయ్య, నిఖిల్, రమేష్, నాగేశ్వరరావు, అఖిల్, ఉపేందర్ పాల్గొన్నారు.

## తాటిచెట్టు నుంచి జారిపడి వెంకటేశం మృతి



**ప్రజాపక్షం/నకిరేకల్:** పట్టణంలోని ఫన్నాల గూడెం చెందిన కొండ వెంకటేశం గౌడ్ తాటిచెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు జారిపడి శుక్రవారం మృతి చెందారు.మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ ఆసుపత్రికి చేరుకుని మృతదేహానికి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు.కార్యక్రమంలో కల్లు గీత సహకార సంఘం అధ్యక్షుడు కొండ వెంకన్న గౌడ్, కౌన్సిలర్ చౌగోని అఖిల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## చెత్త కుప్పలో బిఆర్ఎస్ జెండాలు తగలబెట్టిన ఘటనపై చర్చ

**ప్రజాపక్షం/మర్రిగూడ :** మండల కేంద్రంలోని చౌరస్తా సమీపంలో రోడ్డు పక్కన చెత్త కుప్పలో బిఆర్ఎస్ పార్టీ జెండాలు వేయబడిన ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది.అక్కడే కొన్ని జెండాలు తగలబెట్టడంతో అవి కాలిపోయి ముద్దలుగా మారినట్లు గమనించబడింది.రోడ్డు వెంబడి వెళ్లే ప్రజలు ఈ దృశ్యాన్ని చూసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.అధికారంలో ఉన్నప్పుడు ఒక విధంగా,అధికారంలో లేనప్పుడు మరో విధంగా వ్యవహరిస్తున్నారేమోనని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు.వరుసగా పది సంవత్సరాలపాటు అదే జెండాతో అధికారంలోకి వచ్చిన విషయాన్ని మరిచిపోయినట్లుగా ఈ చర్య కనిపిస్తోందని అభిమానం ఉన్న కొంతమంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటన వెనుక ఉన్న కారణాలపై స్పష్టత లేకపోయినా,రాజకీయ వర్గాల్లో చర్చలు సాగుతున్నాయి.



సంబంధిత అధికారులు ఘటనపై దృష్టి సారించి విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.స్థానిక ప్రజలు రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు,ప్రచార సామగ్రిని ప్రజా ప్రదేశాల్లో ఇలా పారేయడం,తగలబెట్టడం సముచితం కాదని అభిప్రాయపడుతున్నారు.ప్రజా ప్రదేశాలను శుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటున్నారు.

## అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** శ్రీసంతోషిమాత అమ్మవారి ఆశీస్సులతో సూర్యాపేట ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు. శుక్రవారం సూర్యాపేట పట్టణంలోని శ్రీసంతోషిమాత దేవాలయంలో ఇటీవల సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా దేవాలయ కమిటి ఆహ్వానం మేరకు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్‌తో కలిసి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలో ఏర్పాటు చేసిన మహాహారతి, అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి కొరకు మావంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. అనంతరం దేవాలయ కమిటి ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి సభ్యులు నూక వెంకటేశం గుప్తా, బ్రాహ్మణపల్లి మురళీధర్, పబ్బా ప్రకాశరావు, కొత్త మల్లికార్జున్, సోమ శ్రీశైలం, తాళ్లపల్లి రామయ్య పాల్గొన్నారు.

## పేదోడి సొంత ఇంటి కల నిజమైంది

**ప్రజాపక్షం/వేములపల్లి:** మండలంలోని సల్కునూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహ ప్రవేశాన్ని మిర్యాలగూడ నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన రెండున్నర సంవత్సరాలలో ఈ నియోజకవర్గంలో 3,500 ఇళ్లను నిర్మించి పేద కుటుంబాలకు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు రానున్న రోజుల్లో పేదోడి ఇంటి కల నెరవేరే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు నాగమ్మ దుర్గయ్యలు మాట్లాడుతూ సొంతింటి కల నెరవేరిందని కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామని అన్నారు.



ఈకార్యక్రమంలో సల్కునూరు గ్రామ సర్పంచ్ సతీష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం

**ప్రజాపక్షం/నిడమనూరు:** నిడమనూరు మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ గోవిందమాంబ సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవాన్ని శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈసందర్భంగా సుప్రభాత సేవ మొదలుకొని ఎదురుకోళ్లు కళ్యాణోత్సవం అన్నదాన కార్యక్రమం చెక్కభజన కీర్తనలు నిర్వహించినారు.అనేక మంది భక్తులు స్వామివారి కల్యాణ మహోత్సవంలో భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.కార్యక్రమంలో ఆలయ పురోహితులు అశోకచార్యులు,గ్రామ సర్పంచ్ సంధ్య శ్రీనివాస్,మార్కెట్ చైర్మన్ సత్యం మాజీ జెడ్పిటిసి నందికొండ రామేశ్వరి మట్టారెడ్డి, మాజీ ఎంపీటీసీ రాణి రమేష్, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు ఉన్నాం వీరయ్య,



పున్నం సీతారాములు, రాములు విశ్వనాధుల బ్రహ్మాచారి,అనుముల నర్సింహ చారి,ముక్కు రోజు జ్ఞానేశ్వర్, బ్రహ్మాచారి వెంకటాచారి కాలే వసంతరావు అనిల్,మెరుగు మధు,విశ్వనాధుల వెంకటేశ్వర్లు పనిభూషణం,శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను అమలు చేయాలని వినతి

**ప్రజాపక్షం/గుండాల;** ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో తహశీల్దార్ హరికృష్ణకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈసందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు విజయ్‌భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని స్థానిక బస్టాండ్‌లో మౌలిక సదుపాయాలను కల్పించాలని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని, రైతు బంధు, రైతు బీమా, మహిళలకు 2500, ఇంకా సంగం మంది రైతులకు కాని రుణమాఫీలను తక్షణమే విడుదల చేయాలని, అన్ని గ్రామాల నుండి లింక్ రోడ్లను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో నాగయ్య పాల్గొన్నారు.



## ఎస్ కన్వెన్షన్ ప్రారంభం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల పరిధిలోని దోనియాల గ్రామ పంచాయతీ సాగర్‌రోడ్డులో దోనియాల మాజీ సర్పంచ్, ఎఫ్ఏసి చైర్మన్ అబ్బనబోయిన శ్రీనివాస్‌యాదవ్ ఏర్పాటు చేసిన నూతన ఎస్ కన్వెన్షన్ హాల్‌ను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పున్న కైలాష్‌తో కలిసి ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కొండమల్లేపల్లి మండల కేంద్రం వ్యాపార రంగంలో అభివృద్ధి చెందడం శుభ సూచకం అని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్‌యాదవ్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ డా. వేణుధర్‌రెడ్డి, సర్పంచులు పసునూరి యుగేందర్‌రెడ్డి, పందుల వెంకటయ్యగౌడ్, మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి, మేకల రాజేందర్‌రెడ్డి, వడ్త్య దేవేందర్‌నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ




**ప్రజాపక్షం/నకిరేకల్ :** వాసవి క్లబ్,వాసవి కపుల్స్ క్లబ్, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల లోని పది విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి మేక నాగయ్య, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ గజ్జల రామకృష్ణ, జోన్ చైర్ పర్సన్ కందగట్ల శ్వేత,అధ్యక్షులు బ్రహ్మదేవర వేణు,కందగట్ల బాలాజీ,గుండా స్రవంతి, ప్రధాన కార్యదర్శి వాడకట్టు సంతోష్,శ్రీకాకుళ హైమావతి,కోశాధికారి గుండ శ్రీకాంత్,చార్టెడ్ ప్రెసిడెంట్ కోటగిరి శ్రీను,సభ్యులు మురారి శెట్టి శంకర్,బ్రహ్మదేవర రామ్మోహన్,వజ్రపు సంతోష్, సందీప్,ప్రధానోపాధ్యాయురాలు ఆర్. రమణ పాల్గొన్నారు.


## ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి



**ప్రజాపక్షం/నకిరేకల్ :** ప్రభుత్వ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రతి గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని కట్టంగూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి జ్ఞాన ప్రకాష్ రావు అన్నారు. నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు ఈ నెల 16 నుంచి 20 వరకు నిర్వహించిన ఐదు రోజుల శిక్షణ తొలి బ్యాచ్ శుక్రవారం తోముగిసింది.మండలంలోని 10 గ్రామ పంచాయతీలకు చెందిన 106 మంది వార్డు సభ్యులు శిక్షణ పొందారు.ముగింపు కార్యక్రమంలో ఎంపీపీ స్వరూపరాణి, పర్యవేక్షకుడు చింతమల చలపతి,టీఓటీలు వెంకన్న,మల్లేష్,నరసింహస్వామి పాల్గొన్నారు.

## వధూవరులకు ఆశీర్వాదం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల పరిధిలోని కేశ్యతండా సర్పంచ్ రమావత్ రాజునాయక్ సోదరుడు డా. రాజానాయక్ డా. ఉత్తేజ ల రిసెప్షన్ వేడుక శుక్రవారం మండల కేంద్రంలోని విజయ లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ రిసెప్షన్ వేడుకలో ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పున్న కైలాష్, మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్‌యాదవ్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, కొండమల్లేపల్లి సర్పంచ్ యుగేందర్‌రెడ్డి పాల్గొన్నారు.





## వధూవరులకు ఆశీర్వాదం

**ప్రజాపక్షం/నకిరేకల్** : పట్టణ కేంద్రంలోని కేఎల్ఆర్ గార్డెన్స్‌లో సోషల్ మీడియా కో ఆర్డినేటర్ అమరోజు సాయి గణేష్ సోదరి వివాహ వేడుకలకు శుక్రవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. దాంపత్య జీవితం ఆనందంగా,ఆయురారోగ్యాలతోకొనసాగాలనిఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్,నాయకులు పల్లె విజయ్, గుర్రం గణేష్,రాచకొండ వెంకన్న గౌడ్ పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి ఫర్నీచర్ ప్రారంభం



**ప్రజాపక్షం/నకిరేకల్ :** పట్టణ మొయిన్ సెంటర్‌లో నరేశ్ ఏర్పాటు చేసిన లక్ష్మీ నరసింహ స్వామి ఫర్నీచర్ షాపును ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. నాణ్యమైన సేవలతో వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు చౌగోని శ్రీనివాస్, పన్నాల రాఘవరెడ్డి,లింగాల వెంకన్న,మట్టపల్లి వీరు,భానోతు వెంకన్న పాల్గొన్నారు.

## వధూవరులకు ఆశీర్వాదం



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక హైమావతి ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం కారుపోతుల సాయికుమార్ గౌడ్ ప్రేమలత వివాహ వేడుకలకు ఆలేరు మాజీ ఎంఎల్‌ఏ గొంగిడి సునిత మహేందర్‌రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసారపు యాదగిరి గౌడ్‌లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్‌ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది పాల్గొన్నారు.



# బిసి సబ్ ప్లాన్ ప్రవేశపెట్టాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** వచ్చే ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో కామారెడ్డి డిక్లరేషన్‌లో పేర్కొన్న విధంగా బీసీల సంక్షేమానికి రూ.20వేలు కేటాయించడంతోపాటు చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ తీసుకురావాలని బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం ఆయన బీసీ జేఏసీ ఆధ్వర్యంలో పట్టణంలోని మహాత్మ జ్యోతిరావుపూలే విగ్రహానికి వినతిపత్రం అందించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో తాము అధికారంలోకి రాగానే ప్రతి ఆర్థిక సంవత్సరానికి బీసీల బడ్జెట్‌ను రూ.20వేల కోట్ల పెంచుతామని, మహాత్మ జ్యోతిరావుపూలే పేరుతో చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ తీసుకొస్తామని, ప్రభుత్వ కాంట్రాక్ట్‌లలో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, బీసీ కులవృత్తుల ఉపాది కోసం బడ్జెట్ కేటాయిస్తామని ప్రకటించిందని కాని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలైనా బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయడం లేదన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనైనా బీసీ సబ్ ప్లాన్ తీసుకొచ్చి బీసీలను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎర్రబెల్లి దుర్గయ్య, లవన్‌కుమార్, వెంకటేష్, సుదర్శన్, రవి, అశోక్, బాలు, సందీప్, సంతులాల్, ధర్మయ్య, కిషన్, రాజేష్, మహేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# గణాంక శాస్త్రం బోధించడంతో సృజనాత్మకత



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** గణాంక శాస్త్రం బోధించడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించవచ్చని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగంలో జరుగుతున్న మూడు రోజుల బేసిక్ క్వాంటిటేవ్ టెక్నిక్స్ ఇన్ టీచింగ్ ఆఫ్ ఎకనామిక్స్ అనే వర్క్ షాప్‌కు సంబంధించి ఛీఫ్ గెస్ట్, తెలంగాణ ఉన్నత విద్యా జాయింట్ డైరెక్టర్, ప్రొఫెసర్ బి.బాలభాస్కర్ అన్నారు. శుక్రవారం రెండవ రోజు ప్రభుత్వ కేఎన్ఎం డిగ్రీ కళాశాలలో సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ డిగ్రీ కళాశాల విద్యార్థులకు క్వాంటిటేటివ్ టెక్నిక్స్‌కు సంబంధించిన సబ్జెక్టులపై మరింత మెళకువలు నేర్పించే ఉద్దేశ్యంతో కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగం డాక్టర్ గుమ్మడి నరేష్ తలపెట్టిన 3రోజుల వర్క్ షాప్‌తో అధ్యాపకుల్లో సృజనాత్మకత పెంచడంతోపాటు విద్యార్థులకు సులభంగా బోధించడానికి ఉపయోగపడుతుందన్నారు. క్వాంటిటేటివ్ మెథడ్స్ అంటే విద్యార్థుల్లో కొ ంత భయాందోళనలు ఉంటాయన్నారు. వాటిని దూరం చేయడం ఉపాధ్యాయుల భాధ్యతన్నారు. కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అడ్మీషన్లు పెంచుకోవడంలోనూ, విద్యార్థుల ఉత్తీర్ణతను పెంపొందించడంలోనూ మరింత దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో వర్క్ షాప్ నిర్వాహకుడు గుమ్మడి నరేష్, ప్రిన్సిపాల్ భీమార్జున్‌రెడ్డి, బాలభాస్కర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయల కల్పనకు కృషి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** వార్డు ప్రజలకు కావాల్సిన మౌళిక సదుపాయల కల్పనకు కృషి చేస్తానని వార్డు కౌన్సిలర్ జక్కుల మల్లయ్య అన్నారు. శుక్రవారం 18వ వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందిన జక్కుల మల్లయ్య దంపతులను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ వార్డు సమస్యలు చాలా ఉన్నాయని, వాటిని త్వరలోనే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ చెనగాని యాదగిరి, ఎజిపి సురేష్ నాయక్, వట్టికూటి అంజయ్య, ఆర్‌వి రమణారెడ్డి, కుక్కడపు నర్సింహరావు, చక్రాల వెంకటేశ్వర్లు, సైదా హుస్సేన్, చెన్నగాని మహేష్ పాల్గొన్నారు.

**యాదవ్ సంఘం ఆధ్వర్యంలో సన్మానం**

హుజూర్‌నగర్ మున్సిపాలిటిలో మున్సిపల్ కౌన్సిలర్లుగా విజయం సాధించిన జక్కుల మల్లయ్య, కోడి జ్యోతి ఉపేందర్, మోదాల కామేశ్వరి సైదులు లను సూర్యాపేట జిల్లా అఖిల భారత యాదవ్ మహాసభ జిల్లా అధ్యక్షులు మర్యాద సైదులుయాదవ్, పెద్దగట్టు లింగమంతుల స్వామి చైర్మన్ పోలెబోయిన నర్సయ్య యాదవ్ లు ఘనంగా సన్మానించారు. యాదవ్‌లంతా ఐక్యంగా ఉండి ఉన్నత స్థానాలను ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ్ సంఘం జిల్లా కార్యదర్శి తూము వెంకన్న, వేల్పుల లింగయ్య పాల్గొన్నారు.

## సిసి రోడ్డుకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/మాడుగులపల్లి** : మండల పరిధిలోని చెరువుపల్లి గ్రామ పంచాయతీలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన ఐదు లక్షల రూపాయలతో వైకుంఠధామం వరకు సిసి రోడ్డుకు శుక్రవారం గ్రామ సర్పంచ్ వడ్డే సైదిరెడ్డి శంకుస్థాపన చేశారు.ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ మానపాటి వినోద్,గ్రామ కార్యదర్శి సతీష్ రెడ్డి,వార్డ్ మెంబర్లు ఇటిక్యాల నాగిరెడ్డి, ఉప్పు నాగరాజు, గ్రామ పెద్దలు చెరుకుపల్లి రాజు, చిలకరాజు పరశురాములు, బొర్రాజు సైదులు, కోటిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాంమ్మూర్తి,లచ్చయ్య,శేఖర్, రామకృష్ణ పాల్గొన్నారు.




## క్రీడాకారులకు అభినందన

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఇటీవల జరిగిన సీఎం కప్ క్రీడా పోటీల్లో కేఎల్ఎన్ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా శుక్రవారం కళాశాల కరస్పాండెంట్ కిరణ్‌కుమార్ విద్యార్థులకు స్వీట్లు తినిపించి అభినందించి మాట్లాడారు. ఆర్.భవ్యశ్రీ రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ టీంకు ఎంపికకాగా, రన్నింగ్‌లో ఓ.శ్రీనివాస్ తృతీయ బహుమతి సాధించారన్నారు. విద్యార్థులకు కళాశాల డైరెక్టర్లు నరేందర్‌రెడ్డి, పీఎల్ఎన్.రెడ్డి, హనుమంతరెడ్డి అభినందించారు.





## ముగిసిన వార్డు మెంబర్ల శిక్షణ

**ప్రజాపక్షం/మాడుగులపల్లి** : గత నాలుగు రోజులుగా మండల కేంద్రంలోని ఎమ్మార్సీ బిల్డింగ్ ఆవరణలో నిర్వహిస్తున్న వార్డ్ మెంబర్ల మొదటి బ్యాచ్ శిక్షణ కార్యక్రమం నేటితో ముగిసింది.ఈ సందర్భంగా ఎంపిడిఓ వంశీధర్ మాట్లాడుతూ జిల్లా పంచాయతీ అధికారి ఆదేశానుసారం వార్డ్ మెంబర్లకు శిక్షణ కార్యక్రమంలో వారి విధివిధానాలు బాధ్యతలు గ్రామపంచాయతీ అభివృద్ధికి ఏ విధంగా పాటుపడాలని వారికి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు,అదేవిధంగా ప్రతి ఒక్క వార్డ్ మెంబర్ కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రచురించిన గ్రామపంచాయతీ పాలనకు సంబంధించిన పుస్తకాలను అందించడం జరిగిందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ సంగీత,జూనియర్ అసిస్టెంట్ శఖిరాబేగం,వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకం ముమ్మరం చేయాలి



**ప్రజాపక్షం/అర్వపల్లి** : మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన వన నర్సరీల్లో మొక్కల పెంపకం పనులను వేగవంతం చేయాలని ఎంపిడిఓ పల్లపు ఝాన్సీ అన్నారు. శుక్రవారం మండలంలోని రామన్నగూడెం వన నర్సరీలో పండ్ల మొక్కలు, గింజలు నాటే కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్నతో కలిసి ఆమె పాల్గొన్నారు. వచ్చే వన మహోత్సవం సీజన్ నాటికి మొక్కలను సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఏ దీపికా, ఉపసర్పంచ్ లింగంపల్లి రవీందర్, పంచాయితీ కార్యదర్శి సుధాకర్, వార్డు సభ్యులు మాగి మీనాక్షి, మర్రి లతీఫ్, రవి పాల్గొన్నారు.

## కూల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్** : మండలంలోని పొట్లపహాడు గ్రామంలో నూతన కూల్‌వాటర్ ప్లాంట్‌ని సర్పంచ్ గంగారపు సురేష్ శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎడవెల్లి అఖిల్‌రెడ్డి ఫౌండేషన్ సారధ్యంలో గ్రామ ప్రజలకు వేసవికాలం దృష్ట్యా ప్రజలు చల్లని త్రాగునీరుకి ఇబ్బంది కలగకుండా కూల్‌వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛమైన చల్లని త్రాగునీరుని గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థల దాత ఎగ్గడి సత్యమయ్య, నీలమ్మ, ఎగ్గడి మంగమ్మ, సత్యం, మేకపోతుల సుందర్ పాల్గొన్నారు.

## కర్రెగుట్టలో కగార్ ఆపరేషన్ వెంటనే నిలిపివేయాలి

**ప్రజాపక్షం/తుంగతుర్తి** : కర్రెగుట్టలో కగార్ ఆపరేషన్ వెంటనే నిలిపివేయాలని సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ పేర్ల నాగయ్య శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 2026 మార్చి 31 వరకు దేశాన్ని నక్సల్స్ రహిత భారతదేశంగా మారుస్తామని కేంద్ర ప్రభుత్వం, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా బహిరంగంగా ప్రకటనలు చేస్తూ, కర్రెగుట్టలో కొన్ని వేల మంది సైన్యాన్ని దింపి, వందలాది క్యాంపులు నిర్వహించడం సరైంది కదన్నారు. నక్సల్స్ పేరుతో ఆదివాసి బిడ్డలను హత్యలు చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే నరమేధాన్ని ఆపివేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు, ప్రజాస్వామిక వాదులు అందరూ ఖండించాలని కోరారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసకుకోవాలి

**ప్రజాపక్షం/చండూరుః** ఈ నెల 22 ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని చండూరు మున్సిపాలిటీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఆయన చండూరులో మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన వారు విధిగా ఆదార్ కార్డుతో పాటు ఫోన్ నెంబర్ , గతంలో వాడుతున్న మందులను తీపుకొని ఆదివారం మునుగోడులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం 9 గంటల నుండి కంటి డాక్టర్ లు అందుబాటులో ఉంటారని అన్నారు. కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## ధీరత్వానికి దేశభక్తికి మారుపేరు శివాజీ మహారాజ్



**ప్రజాపక్షం/వేములపల్లి:** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ దేశభక్తికి ధీరత్వానికి ధైర్య సాహసాలకు శివాజీ ని ఆదర్శంగా తీసుకొని యువత నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కట్ట వెంకటయ్య,మజ్జిగపు వెంకట్ రెడ్డి,కలకూరి సైదులు,కే సైదులు,తంగెళ్ల సైదిరెడ్డి,పెదమాం వీరస్వామి, శ్రీధర్ వేణు,చెంచు సాయి, నక్క మల్లయ్య,సత్యనారాయణ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే సొంతింటి కల సాధ్యం



**ప్రజాపక్షం/నిడమనూరు:** కాంగ్రెస్ పార్టీ ద్వారానే పేదింటి వారి ఆత్మగౌరవాన్ని చాటే సొంతింటి కల నెరవేరుతుందని మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు మేరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల పరిధి మారుపాక గ్రామంలో నిర్మాణం పూర్తి అయిన ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో మార్పాక, ఎర్రగూడెం సర్పంచ్ లు చిత్రం సంతోష్ కుమార్,లింగంపల్లి రవి మాజీ ఎంపిటిసి సురుగురు చంద్రశేఖర్,కాంగ్రెస్ నాయకులు కోమటి అంజయ్య,ఉప సర్పంచ్ బొమ్మిరెడ్డి రాంరెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/చండూరుః** చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో దాదాపు ఏడాది కాలంగా పెండింగ్ లో ఉన్న ప్రధాన సమస్యలను తక్షణమే పరిష్కారమయ్యే విధంగా తగు చర్యలు తీసుకోవాలని బిజెపి మున్సిపల్ మాజీ అధ్యక్షుడు , ఆ పార్టీ జిల్లా నాయకుడు అన్నెపర్తి యాదగిరి నూతన పాలక వర్గాన్ని కోరారు. శుక్రవారం ఆయన చండూరులో మాట్లాడుతూ వేసవి కాలం సమీస్తున్న దృష్ట్యా మున్సిపాలిటీకి కేటాయించిన 15కోట్ల రూనాయల నిధులతో త్రాగునీటి అవసరాలు, డ్రైనేజీ సమస్యలను తీర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిట్లగోని బాలు, దోటి శివకుమార్, వేముల పవన్, సంగెపు సాయి, సింహాద్రి స్వామి పాల్గొన్నారు.

## నేడే హజ్రత్ అబ్బాస్ దర్గా షరీఫ్ గంధం



**ప్రజాపక్షం/చింతపల్లి** : మండల పరిధిలోని పికె మల్లేపల్లి గ్రామంలో హజ్రత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉరుసు గంధం నేడు నిర్వహించనున్నట్లు దర్గా ముత్తవల్లి మహ్మద్ చాంద్‌పాషా, దర్గా కమిటీ తెలిపింది. నేటి నుండి ఈ ఉరుసు ఉత్సవాలు ప్రారంభమయి 23వ తేదీన ముగుస్తాయని కమిటీ తెలిపింది. గతంలో హజ్రత్ మహ్మద్ లతీఫ్ సాహెబ్ రహ్మతుల్లా అలై ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఉత్సవాలను స్ఫర్తిగా తీసుకొని 57వ ఉరుసు ఉత్సవాల నిర్వాహణకు ఘనంగా ఏర్పాట్లు చేసినట్లు కమిటీ తెలిపింది. శనివారం రాత్రి 11 గంటలకు దర్గా నుండి ముత్తవల్లి జనాబ్ మహ్మద్ చాంద్ పాషా చేత గంధం ఒంటెపై జనసందోహాల మధ్య ఊరేగింపుగా వెళ్ళి స్వామికి సమర్పించడం జరుగుతుందన్నారు. 22వ తేది ఆదివారం భక్తులకు 41వ మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని వారు తెలిపారు. అదే విధంగా 23వ తేదీ సోమవారం భక్తుల చేత దీపారాధనలు, కందూర్లు, మొక్కుబడులు చెల్లించబడుతాయని వారు తెలిపారు. ఈ ఉరుసు ఉత్సవాలకు శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, ఎంపి కుందూరు రఘువీర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, అధికారులు, ప్రముఖులు హాజరవుతారని కమిటీ తెలిపింది. కుల మతాలకు అతీతంగా జరిగే ఈ ఉరుసు ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని దర్గా కమిటీ సభ్యులు రమేష్‌రాజు, జానీమియా, కృష్ణ, సయ్యద్‌పాషా, యూసుఫ్ పాషా, రామదాసు, అబ్బయ్య, గ్రామస్తులు కోరారు.

## గురుకులాల్లో పని వేళలు సవరించాలి



**ప్రజాపక్షం/నకిరేకల్:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల్లో పని వేళలను సవరించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక గురుకుల పాఠశాల,కళాశాల తెలుగు అధ్యాపకుడు కందుకూరి యాదయ్య ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.యాదయ్య గత మూడు దశాబ్దాలుగా విద్యార్థులనుతీర్చిదిద్దడంలో విశేష కృషి చేశారని కొనియాడారు.ఈ సందర్భంగా గురుకులాల సమస్యలను ప్రస్తావిస్తూ రాత్రి విధులు నిర్వహించే ఉపాధ్యాయులకు మరుసటి రోజు ఉదయం 9 గంటలకు హాజరు కావడానికి అనుమతి ఇవ్వాలని,పెండింగ్ ప్రమోషన్లు చేపట్టాలని,పార్ట్ టైమ్ ఉపాధ్యాయుల వేతనాలు చెల్లించాలని,రెగ్యులర్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు అమలు చేయాలనికోరారు.అనంతరం యాదయ్యను సన్మానించి కుటుంబ సంక్షేమ నిధి చెక్కు అందజేశారు.ఈకార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు టి.నర్సింహమూర్తి,మండల శాఖ అధ్యక్షుడు కె.శ్రీనివాస్, కార్యదర్శి ఈ.హరికృష్ణ, నాయకులు బి.వేణుగోపాల్, శ్యామ్,అరణ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ నిజాయితీ



**ప్రజాపక్షం/హాలియా:** నిత్యం ఎండనక వాననక ఆటోను నడుపుకుంటూ జీవనం సాగించే వారిలోనూ నిజాయితీ దాగి ఉందనడానికి ఇదో నిదర్శనం. సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసులు తెలిపిన ప్రకారం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కొక్కు సత్యం అనే వ్యక్తి పని మీద కొత్తపల్లిలో ఆంబోతు హిరియానాయక్ ఆటో ఎక్కి హాలియాలో దిగినట్టు చెప్పారు.అయితే సత్యం తన వెంట తెచ్చుకున్న సూట్ కేసును ఆటోలోనే మరిచి సెంటర్లో దిగి బస్సులో మల్లెపల్లి వెళ్లినట్లు తెలిపారు.ఆటోలో ఉన్న సూట్ కేసును గమనించిన హిరియా నాయక్ నేరుగా పోలీస్ స్టేషన్ వెళ్లి స్టేషన్ లో ఉన్న ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్ యాదయ్యకు అప్పగించినట్లు తెలిపారు. సత్యం మర్చిపోయిన సూట్ కేసులో ఒక లక్ష రూపాయల నగదు,ఒక తులం బంగారం ఉన్నట్లు చెప్పారు.సూట్ కేసును తీసుకున్న పోలీసులు వెంటనే స్పందించి కొక్కు సత్యంకి ఫోన్ చేసి పిలిచి ఆటోలో మర్చిపోయిన సూట్ కేస్‌ని అప్పగించి అందులో వస్తువులను చూసుకోమని తెలిపారు. తన వెంట సూట్ కేసులో తీసుకెళ్తున్న వస్తువులు అన్ని సక్రమంగానే ఉన్నాయని చెప్పడంతో పోలీసులు,సూట్ కేసు వదిలేసిన సత్యంలు ఆటో డ్రైవర్ నిజాయితీని ప్రశంసించి ధన్యవాదాలు తెలిపారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడి మృతి



**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జున సాగర్ బుద్ధవనం సమీపంలోని ముత్యాలమ్మ గుడి మూల మలుపు వద్ద శుక్రవారం మధ్యాహ్నం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నాగరాజు(35)అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు.వివరాల్లోకి వెళితే స్థానిక ఎస్ఐ ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం పర్యాటక శాఖ లో పనిచేస్తున్న నాగరాజు,భోజన విరామంలో ఎర్ర చెరువు తండాలో ఉన్న తన బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుందని నాగరాజు తన బైక్ పై వెళ్తుండగా బుద్ధవనం సమీపంలోని ముత్యాలమ్మ గుడి దాటిన తర్వాత బైక్ అదుపు తప్పడం అదే క్రమంలో బైక్ వేగంగా వెళ్లి పక్కనే ఉన్న చెట్టును బలంగా ఢీకొట్టిందని ఈప్రమాద తీవ్రతకు నాగరాజు పొట్ట భాగం రాయికి బలంగా తగలడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడని అన్నారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారని ఘటనకు సంబంధించి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని హాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా కమలానెహ్రూ ఆసుపత్రికి తరలించడం జరిగిందని మృతుని భార్య పార్వతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ ముత్తయ్య తెలిపారు.




## ప్రజాకళలను పదనుపెట్టాలి

**ప్రజాపక్షం/అర్వపల్లి** : మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ప్రజా కళలను పదును పెట్టాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి అధ్యక్షతన జరిగిన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య సూర్యాపేట జిల్లా 9వ మహాసభలో ఆయన మాట్లాడారు. పీడిత ప్రజల పక్షాన గళమిప్పుతూ దోపిడి, పీడన, అసమానత, అణిచివేతలపై తమ కళారూపాలను ఆయుధంగా ఎక్కుపెట్టి అరుణోదయ ముందుకు సాగుతుందని తెలిపారు. అంతకు ముందు అర్వపల్లి సెంటర్ నుండి శ్రీరామ్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించి, జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కంచనపల్లి సైదులు, గంట నాగయ్య, బొడ్డు శంకర్, పోలెబోయిన కిరణ్, తడకమల్ల సంజీవ్, ఎర్ర ఉమేష్, బొల్లి వెంకన్న పాల్గొన్నారు.

## ఒత్తిడి లేకుండా పది పరీక్షలు రాయాలి



**ప్రజాపక్షం/తుర్కపల్లి** : మానసిక ఒత్తిడి లేకుండా పదవ తరగతి విద్యార్థులు పరీక్షలను రాయాలని, విద్యార్థులు దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడం కోసం టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు తెలిపారు. తుర్కపల్లి మండలంలోని తుర్కపల్లి, దత్తాయిపల్లి హైస్కూల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రంను స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, కొత్తపల్లి సర్పంచ్ కరుణాకర్, ఉపాధ్యాయులు బిక్షం మాధురి, సుజాత, మధుకార్, విశ్వేశ్వరావ్‌తో కలిసి ఆవిష్కరించారు. ఎస్ఎఫ్ఐ చేసే కార్యక్రమాల్లో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

## వార్డు సభ్యులకు శిక్షణ

**ప్రజాపక్షం/మోటకొండూర్** : తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతనంగా ఎన్నికైన వార్డుమెంబర్లకు తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం పై అవగాహనా కల్పించుటకు ఏర్పాటు చేసిన మొదటి విడత అవగాహన సదస్సును మోటకొండూరు గ్రామ ఉన్నత పాఠశాలలోని ఎంఆర్‌సి భవనంలో ఏర్పాటు చెసినట్లు మోటకొండూర్ ఎంపిడిఓ ఇందిర తెలిపారు. మొదటి విడత సదస్సు ఈ నెల 17 నుండి 21వ వరకు జరుగుతుందని, సదస్సుకు మొదటి విడతలో భాగంగా మొత్తం 20 గ్రామ పంచాయతీల నుండి 85 మంది హాజరైనట్లు, రెండవ విడత ఈ నెల 23 నుండి 27 వరకు మిగతా 85 వార్డ్ మెంబర్లకు ఇదే ప్రాంగణంలో జరగనుందని, అవగాహన సదస్సు ఎంపీడీఓ అద్వర్యంలో జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో చంద్రశేఖర్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గోన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/తుంగతుర్తి** : ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం క్లస్టర్ ఏఈఓ సాయి శ్రీజన రైతులను కోరారు. శుక్రవారం మండలంలోని అన్నారం గ్రామంలోని గ్రామ పంచాయితీ ఆవరణలో స్థానిక సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ మేరకు ఫార్మర్ రిజిస్ట్రేషన్‌తో ప్రతి రైతుకు ప్రత్యేకమైన 12 అంకెల నంబర్ వస్తుందన్నారు. దీనివల్ల కేంద్ర ప్రభుత్వం అందించనున్న ప్రభుత్వ పథకాలు నేరుగా రైతులకు చేరుతాయన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ కోసం రైతులు పట్టాదారు పాసుబుక్, ఆధార్‌కార్డు జిరాక్స్‌లను క్లస్టర్ల వారీగా ఉన్న ఏఈఓలకు అందజేయాలన్నారు. పంచాయితీ కార్యదర్శి దుండి రమేష్, జిపిఓ సంజీవ, ఉపసర్పంచ్ వెలిశాల సరిత, మరికంటి శ్యామ్, పరాల ఉమ పాల్గొన్నారు.

## ఉద్యమకారుల సబ్ కమిటీ వేయడం పట్ల హర్షం

**ప్రజాపక్షం/వలిగొండ :** ఉద్యమకారుల చిరకాల ఆకాంక్ష నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ శుక్రవారం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న ఉద్యమకారులను గుర్తించేందుకు సబ్ కమిటీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని వారు తెలియజేశారు. ఉద్యమకారులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని భరోసా కల్పించారు. ఉద్యమకారుల పట్ల సానుకూలంగా నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రికి మంత్రి ప్రభాకర్ గౌడ్, మహేష్ కుమార్, పిసిసి అధ్యక్షుడు లకు ఉద్యమకారుల తరపున ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సౌండ్ సిస్టం బహుకరణ



**ప్రజాపక్షం/డిండి;** సేవా మార్గంలో పయనిస్తూ పెద్ద తండా యూత్ ఫోర్స్ సభ్యులు తమ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు అత్యాధునిక సౌండ్ సిస్టమ్‌ను శుక్రవారం అందజేశారు. సేవాలాల్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ సాయాన్ని ఉపాధ్యాయులు, గ్రామస్తులు కొనియాడారు. విద్యార్థులకు ఉదయం ప్రార్థన, సాంస్కృతిక కార్యక్రమాలకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్న ఉపాధ్యాయ బృందం యువత చూపిన ఈ చొరవ ఆదర్శమని ప్రశంసించారు.

## శివాలయంలో కుంకుమార్చన



**ప్రజాపక్షం/నకిరేకల్ :** వల్లాల గ్రామంలో శ్రీ పార్వతీ శంభు లింగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మహిళలు కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం గ్రామ పంచాయితీ నూతన పాలకవర్గం సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ పూజారులు వావిలాల వేణు నాద శర్మ, రామలింగయ్య శర్మ, ఫణికుమార్ శర్మ,మహిళ భక్తులు పాల్గొన్నారు.

## కర్రెగుట్టలలో కూంబింగ్ ఆపరేషన్లు నిలిపివేయాలి

**ప్రజాపక్షం/నకిరేకల్:** కర్రెగుట్ట ప్రాంతంలో కేంద్ర బలగాలు చేపడుతున్న కూంబింగ్ ఆపరేషన్లను తక్షణమే నిలిపివేయాలని అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా కోశాధికారి గజ్జి రవి డిమాండ్ చేశారు. గత రెండు రోజులుగా భారీగా బలగాలు మోహరించడంతో ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయని ఆయన పేర్కొన్నారు.మావోయిస్టు పార్టీ చర్చలకు సిద్ధమని ప్రకటిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని ఆయన విమర్శించారు. ఎన్‌కౌంటర్లు, కూంబింగ్ ఆపరేషన్లు సమస్యకు పరిష్కారం కాదని అభిప్రాయపడ్డారు.

## బంగారు భవిష్యత్‌కు ఎన్‌జి కళాశాలలో చేరండి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** అత్యుత్తమ విద్యాత్మిక ప్రగతి కోసం,క్యాంపస్ ప్లేస్ మెంట్స్ కోసం డిగ్రీ నాగార్జున ప్రభుత్వ కళాశాలలో చదవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ కోరారు. శుక్రవారం అధ్యాపక బృందం పట్టణంలోని పలు జూనియర్ కళాశాలలను సందర్శించి ఎన్‌జి ప్రభుత్వ కళాశాల పట్ల అవగాహన కల్పించి 2026 /2027 అకాడమిక్ ఇయర్ దోస్త్ ఆన్ లైన్ అడ్మిషన్లలో మొదటి ఎంపికగా ఎన్‌జి కళాశాలను ఎన్నుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపారమైన బోధనానుభవం, అత్యున్నత డిగ్రీలు గల అధ్యాపకులచే తరగతుల బోధన ఉంటుందని వారు తెలిపారు. అధునాతన భవనం, అత్యాధునిక హంగులతో కూడిన ప్రయోగశాలలు, విశాలమైన క్రీడా మైదానం, ఎన్ ఎస్ ఎస్, ఎన్ సి సి వంటి సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. ఎన్నో విలువైన అకాడమిక్, ఫిక్షన్, నాన్ ఫిక్షన్, పోటీపరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు గ్రంథాలయంలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఎన్‌జి కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి,డాక్టర్ వెల్దండి శ్రీధర్, ఎం. వేంకట్ రెడ్డి,డాక్టర్ ఎ.వెంకటేశం ఉన్నారు.

## నాయకుని తండాలో సిసి రోడ్డు పనులకు శ్రీకారం



**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్ :** మండలంలోని నాయకునితండాలో సిసి రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. కుందూరు జయవీర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎంజీఎన్ఆర్ఈజీఎస్ (ఎంజిఎన్ఆర్ఎస్) నిధులతో రూ.10 లక్షల వ్యయంతో ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు.మేరావత్ పూల బిచ్యాలు నాయక్ భూమి పూజ నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు.గ్రామ అభివృద్ధికి రోడ్డు సౌకర్యాలు అత్యవసరమని,ఈ సి.సి రోడ్డు ద్వారా గ్రామ ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మోతి లాల్, గ్రామ నాయకులు నాగేందర్ నాయక్,బిచ్యా నాయక్, కొండ నాయక్,స్వామి నాయక్, పెదమున్యా,మునినాయక్, బాలచందర్, బాలు నాయక్, మోత్యా నాయక్, తులస్య నాయక్,నాయక్,హతిరాం పాల్గొన్నారు.

## వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలం రాంరెడ్డిపల్లి లోని శ్రీ శంభు లింగేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం అత్యంత వైభవంగా,ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది.ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య శాస్త్రక్తంగా ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. ప్రత్యేక పూజలు,హోమాలు నిర్వహించగా,భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టి,భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈమహోత్సవంలో సర్పంచ్ లపంగి నరసింహ, పాముల యాదయ్య, పగిళ్ల సత్యనారాయణ తదితర గ్రామ పెద్దలు,ప్రజాప్రతినిధులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని,భక్తులు ఆనందోత్సాహాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి

**ప్రజాపక్షం/హాలియా:** కొత్తగా కొలువుదీరిన హాలియా మున్సిపాలిటీ పాలకవర్గం శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి,కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హాలియా మున్సిపాలిటీ అభివృద్ధిలో పాలకవర్గం సభ్యులు బాధ్యతలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. హాలియా అభివృద్ధి లక్ష్యంగా అంత కలిసి పని చేద్దామని చైర్మన్ చంద్ర రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్, కౌన్సిలర్లు అన్నపూర్ణ, కడమంచి ప్రమీల, శ్రీదేవి,యేసు రాజు, జబీన్, చెరుపల్లి ముత్యాలు, పిల్లి చంద్రకళ,ప్రసాద్ నాయక్,ఎడవల్లి మేరీ తదితరులు పాల్గొన్నారు.






## సేవాలాల్ మహారాజ్ జీవితం స్ఫూర్తిదాయకం

**ప్రజాపక్షం/దేవరకొండ;** గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం ఆదర్శ ప్రాయం అని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని బంజారా భవన్‌లో నిర్వహించిన గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్, గిరిజన నాయకులు, అధికారులతో కలిసి భోగ్ బండార్ కార్యక్రమంలో ఎంఎల్‌ఏ బాలునాయక్ పాల్గొని సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో అధికారులు, గిరిజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఓటుకు ఆధార్ కార్డు అనుసంధానం చేయాలి

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (ఎం) :** ప్రతి ఓటరుకు ఆధార్ కార్డు అనుసంధానం చేయాలని ఓటుకు నోటు వ్యవస్థ మారాలని డబ్బులు ఇవ్వొద్దని తీసుకోవద్దని వ్యవస్థను మార్చాలని ఎన్నికల కమీషన్ ఖచ్చితమైన నిర్ణయం చేయాలని అందు కొరకై అన్ని రాజకీయ పార్టీలు ముందుకు రావాలని ఆత్మకూరు మాజీ జెడ్పీటీసీ సభ్యులు సీనియర్ నాయకులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు పిలుపునిచ్చారు. ఈ వ్యవస్థ మారకుంటే గ్రామాల ప్రజలు దోపిడీకి గురి అవుతారని లంచగొండితనం పెరిగిపోతుందని యువత నడుం బిగించి ముందుకు రావాలని పూర్ణచందర్ రాజు డిమాండ్ చేశారు. అందరం ఒక ఉద్యమంగా తీసుకొని వ్యవస్థను మార్చాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని పూర్ణచందర్ రాజు కోరారు.

## ముగిసిన వార్డు సభ్యుల శిక్షణ



**ప్రజాపక్షం/చండూరు:** గ్రామ పంచాయితీ అభివృద్ధిలో ప్రతి వార్డు సభ్యుడు భాగస్వామ్యం కావాలని జిల్లా పంచాయితీ అధికారి గ్రామ పంచాయితీ వార్డు సభ్యులను కోరారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో గెలుపొందిన మండలంలోని 9 గ్రామ పంచాయితీలలోని వార్డు సభ్యులకు నిర్వహించిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ వార్డు సభ్యులకు గ్రామ పంచాయితీలో విధులు , బాధ్యతల గురించి వివరించి చెప్పడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ యాదగిరి, ఎంపిఓ కోటి , ప్రభువర్ధన్ రెడ్డి, శిక్షకులు సంధ్య, రాజేందర్ రెడ్డి, గీతాంజలి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నాటి పోరాట వీరుల చరిత్ర నేటి యువతకు ఆదర్శం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న నాయకుల జీవితం ఆదర్శమని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డి.మల్లేష్ అన్నారు. శుక్రవారం పట్టణంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల శ్రీరాంరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడి గ్రామ రాజ్యాల ఏర్పాటుకు కారణమైన నాటి పోరాటం చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో వీరేపల్లి వెంకటేశ్వర్లు, మంగారెడ్డి, రవినాయక్, నంద్యాల కృపాకర్‌రెడ్డి, నంద్యాల వేణుధర్‌రెడ్డి, తిరుపతి రామ్మూర్తి, రామచంద్రు, ఏఎస్.రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ కార్యకర్తల ధర్నాకు అనుమతి కోరుతూ వినతి

**ప్రజాపక్షం/మర్రిగూడ:** ఫిబ్రవరి 23న హైదరాబాద్‌లో జరగనున్న ఆశా వర్కర్ల సమస్యల ధర్నాకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో పీహెచ్‌సిమెడికల్ ఆఫీసర్ డాక్టర్ శాలినికి వినతిపత్రం అందజేశారు.ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, మండల కన్వీనర్ పద్మ,కౌసల్య, బాలమణి,రోజా తదితరులు పాల్గొన్నారు.సమస్యల పరిష్కారం కోసం ఈ నిరసన చేపడుతున్నట్లు వారు తెలిపారు.

